౩౯ కొదమతుమ్మెద కదుపుల గదుము గురులుఁ కరికరంబులకెన రెన్నైన బరగు తొడలు
గొప్ప పిరుదులు నల్పమై యెప్పుగాను పృథివినాథ గభీరనాభియును గవిగి

౪౦ ॥తరళ॥ మొలకనవ్వులు వాలుచూపులు ముద్దుగుల్కెడు పల్కులున్
తలుకుచెక్కులు హంసయానము తమ్మితూళ్ల జయింపగా
గలభుజంబులు కంబుసన్నిభ కంధరంబును గల్గితా
వలశియున్ వలపింపనేర్చిన వామలోచన గావలెన్

౪౧ పురుషుండలశిన మీదట। పురుషాయిత బంధగతుల బాదలుచు వరుసన్
సురతంబుశాయనేర్చిన। గురుకుచ గావలయు నలరకువలయనాథా

౪౨ నఖదంతక్షత చుంబన। ముఖనిఖిలరతిప్రకారముల వేదానేకదున్
సుఖకేళి గదయు నీరజ। ముఖి గావలయు జుమ్మి భూవరతిలకా

౪౩ కలకలనవ్వు కెంచు తమకంబున గంచల బిక్కటిల్లగా
గులుకుమిటారి గబ్బిచను గొండలపై పయినుబ్బుదేనియున్
జిలికెడు ముద్దుబల్కులను చెన్నగమోహము మీరనేరున
చిలుకలకొల్కి గావలయు చిత్తజకేళికి భూభుజోత్తమా

౪౪ నిక్కిజక్కవదోయి జక్కదక్కవలాడు। చనుగుబ్బలురమున నానరాని
భుజయుగంబలరమూర్ఛనలీలగీలించి। చెలులొప్పుజెక్కన చెక్కుజేర్చి
పలుమారు గళరవంబుల మీరి జలగంగ। నిమ్ముగా మరుబిల్లు చమ్మనిల్లి
కానరాటు పోటులాడ్యన మర్మములనాటువ గలచే చెదరుకైవడులు దోవ

౪౫ జిక్కి బిగి కౌగలింతల చెక్కు (ట్రి)యల। ప్రేమదళుకొత్తవసియించి పిదప నుపరి
సురతమును ప్రౌఢయైనేర్చు సుందరాంగి। గావలయు జుమ్ము వారుణీకాంతయుడుడు

॥మరియును॥

౪౬ ధనగర్వమున పల్లవుని త్రోణీకృత లీల। గడనిశేయుని పెల్లుకత్తిగాక
కలహించి వేడుక కానిసెంతయునేగ్గు। లాడుచు నుంచుగయ్యాళిగాక
నెమ్మది యొరుని పై నిల్పి మారుని కేళి। నలరదేలింపని తులువగాక
ప్రేమచే బిలిచిన బెలయిట్టుల బిల్క। నొల్లని మాయల బెల్లిగాక

౪౭ యొకని చేవిత్తమంది వేరొకని తోడ। గలశి వర్తించు బల్లిదోసకారిగాక
ప్రాణి యేప్రొద్దు నిష్ఠుర పోతుగాక। మపటయును గాక పరికింప మలినిగాక

౪౮ విటులతో గూడియున్నట్టి వెలది గాక। బాని శయు రోగియును గాక పాధిగాక
చేలయును గాక తగ మొగనాలిగాక। యున్న వాల్గంటు వెలయింపు మూర్వినాథ

౪౯ వినుచిత్తి నిశంకిని హస్తిని పద్మిని యనెడు నాల్గు తెరగుల సతులం
దును పెద్మినియగు పద్మిని। గావలె జుమ్ము మాకు విహార కుశేశా

౫౦ శివపాదభక్తినిరతియు। నవిరళ సౌందర్యమతియు నతిపుణ్యగుణ
ప్రవిమల పరహృత్తమలయు। నవనీశ్వర మాకు నిట్టి నదియిపుడెలమిన్

౫౧ ఘనసారమృగమద గంధసారానేక। సంతత నవ్యవాసనల చేత
హేమాక్తకాంబుజరాగ మరకత నీలాది। దివ్యమాణిక్య దీధితుల చేత
తరుణేందుబింబ సుందర దర్పణావలి। తరళిత ఘనధగద్ధగలచేత
సౌవర్ణపర్యంక సవ్యాప్త మల్లికా। ద్యతులిత కుసుమ సంహారుల చేత
పరిపిదేరయుడ్వ చందువాసిశులచేత।

౫౨ ప్రకటితంబగు జాలవల్లికల చేత। సారది భ్రైన నిఖిల వస్తువుల చేత
నలరు కేళీగృహంబు గావలయు జుమ్ము॥

॥అనిన నృపాలుండిట్లనియె॥

౫౩ అప్పైకా నిమ్ముదేవర। మీరానతిచ్చు క్రమము మీరంగ నిపుడే గడనపడతి
నలరదె ప్పించు నని పల్కి యాక్షణంబు। కౌతుకంబాత్మ నెంతయు గడలుకొనగ

౫౪ తలవరుల బిలచి ధరణి। తలవరుడు పుర్రము చెప్పి తగిన ధనంబుల్
వలను గనిప్పించి మురంబలరగ వెలపోలతి దెండటంచున్ బల్కెన్

॥ఆం. తా॥

౫౫ పుర్రము వెంతయున్ సొబగు బానీ వెసన్ ముకుబింప విస్ఫుర
త్పుర్రములందు భూసురలు తత్పుముయు క్రియలాచరింపగా
చత్రము మీరు వారవర సామజయానలకెల్ల జాలహ్మ

త్పద్మములుల్లసిల్ల రవి పశ్చిమవారిధి గ్రుంకె నత్తరిన్
౫౬ కరమొప్పు సాంధ్యరాగము మీరి జలధరు లంధకారము బర్వె నిఖిలదిశల
జుక్కలాకసమున జక్కనొక్కట నిండె ముదముతో తొగలరేండుదయమందె
జనులకెల్లను బ్రీతియొనర వెన్నెలలమెఱ్ఱె ప్రేలలి జకోరములు క్రొక్కెలజలంగె
నలినిదాతలవంటె నగియెను కుముదిని కోకంబు లెడబాసికుందె ముదిని
౫౭ మరుని వెడవింటు విరిదూపు లరయ బూనె యేపుదనరార విరహుల నేయదొణగె
సతులకును పురుషులకు బరస్పరవిలాస రసము జివికెడు పలుకు లింపెసగె నపుడు
౫౮ ముత్యాలతాటంకములు గొమ్మొక్తాబోడి బన్నసరంబిందసన్నుతాంగి
భుజకీర్తులివె జూడు గజరాజగామిని కాడ్డాణమిదిగొ మహోత్పలాక్షి
కరకంకణంబులు గైకొమ్ము హరిమధ్య చెఱుక్క బాహ్యపురుచేరిచిన్నెలాడి
మొగపులతీగె చెల్వుగ బూను శుకవాణి నెవళంబడెదరమ్ము నలవేణి
౫౯ రత్నహారంబులివియిదు రాజవదన పన్నెచీరలు గొనుము సావర్ణవర్ణ
గంధసారంబులందు పెూకంబుకంఠి రతనుచు తుదిలేని కోరికసాత్మ నలరి
౬౦ పల్లవు వెల్లిమొల్లముగ బల్లిదులై కడుమంచి వస్త్రపుల్
కాల్లలు మీర బట్టు కాని కూరిమితో బరతెంచి వారసం
ఫుల్లసరోజనేత్రులకు పొందలరార నొసంగి వేడ్కరం
జిల్లగ బెక్కు మక్కువల జేరి సుఖించిర నేకవేలలన్
౬౧ తలవరులయ్యెడ నర్ధముల లఘుగతిన్ గొనుచు నరుగ నంబితకౌతూ
హలమానసులగుచున్ వేశ్యలగృహముల కరిగి పిలువ జాగిరి వరుసన్
౬౨ రమ్ము పద్మావతి రావె చింతామణి రాజగన్మోహిని రాజరేఖ
రమ్ము చకోరాక్షి రా పుష్పమంజరి రావె లీలావతి రత్నపుత్రి
రా సుందరాకారి రమ్ము కైరవగంధి రావె బింబాధరి రమ్ము భూష
రావె కోకిలవాణి రా సరోరుహపాణి రా మధుప్రతవేణి రమ్ము తరుణి

౬౩ రావె నారీశిరోమణి రమ్ము రమణి రమ్ము నవచంద్రికాహాసరాజహంస
యనుచు బేర్వేర నింటింటు కరిగి యిటుల దలవరులు వారకాంతల నలరిబిలచి
౬౪ వనజముఖులార ధారుణీవరుని యాజ్ఞ యిట్లు కావున మనలకయీక్షణంబ
వలసినంతధనంబులు పరుస గొనుచు వేగమున రండు జంగమవిటుని కడకు
॥ అని పల్కుటయును ॥
౬౫ నేరజాణడొకడింట నిదురకున్నాడు రాగూడదనె నొక్క రాజవదన
కోడెకాడొకడు దా గోరిన ధనమిచ్చి వదలనీడనె నొక్క వాలుగంటి
మిగుల గూరిమి జేయు వగకాని నెడబాసి తగదు రానని నొక్క చిగురుబోడి
పల్లవుడొకడు దప్పక కేలికి వేళ గాచెనాడనె నొక్క కంబుకంఠి
౬౬ ననవిలుకాడొకడు ఆహ్వానించి వినయమెల్ల దనివియున్నాడ నిమె నొక్క ధవళనేత్రి
విటశిరోమణి యేడీలు వేడలనీక దంటయైయున్నవాడనె దంతియొకతె
౬౭ మిండని బాశి రాదగదు మిన్నక పొండనె నొక్క లేమ చె
ల్వుండిదె చూడుడింట తగనున్నయుతండనె నొక్క రామ భూ
మండలి చేరుగల్గు సుషమంబగు వేలిపశిండి సొమ్ములి
తండొసగంగ దిండించి చనధర్మముగాదనె నొక్క భామయున్
౬౮ యిట్లు జలువెల్లతమవిధం బెరుగ జెప్ప రందు గొందరు ప్రౌఢలౌ నిందుముఖులు
మంద మధురోక్తులలరార మానవేశ కింకరులకిట్టులనుచు బల్కిరి ముదమున
౬౯ వినుమెఱుగింతెద మెంతయు బనివడి గణికాజనంబు పద్ధతు లెల్లన్
వినయంబలరారగనో ఘనులార సవిస్తరంబు గానిక మాకున్
౭౦ విటుడు లేనికేయు వేదన జెందుచు నిదురకెంటు కెరుగ నేరకుండి
కామసంగుడట్టి కడజాతివాడైన గలుగ గోరు వారకాంత మదిని
౭౧ కడుకురూపుని నైన కందర్పుని భుజంబు నభినుతియొనరింతు తురలఘులిల
నంత్యజన్ముని నైన నమలవంశజుడంచు బలుకుదురెంతయు ప్రౌఢిదనర

॥ రాజశేఖరవిలాసము ---- ఆ -- ౩

నతిమూఢమానసుండగు మానవుని నైన । సరసుఁడటంచు ను సరభసమున
బ్రహ్మహంతృకునైన పరమధార్మికుఁ డంచు । గణుతింతురెప్పుడు నుగ్రముతోడ
౨౨ నెన్నగలిగిన నీతివిహీను నైన । తవిలి సద్వర్తనుండంచు తమకు నాక్క
వీసమైనను గానైన విడియమైన । చెలికాసగిన బోవెలచి గురుబోండ్లు

౨౩ చిన్నెల వన్నెలఁ వగల చిత్రవిధంబుల ముద్దుమాటలఁ
వెన్నెల నెన్ను నవ్వులను వేమరి బిత్తరి వాలుజూపులఁ
సన్నలనైగలఁ మిగుల జాణతలంబుల వారకాముల్
చెన్నగ పల్లవప్రతతి చేతధనంబులు దోచుతురెప్పుడున్

౨౪ పొకమారు పంచెన్నియద వారగా దొలగించి । సవరించు బిగి గుబ్బ చన్నులలర
నొకమారు సోగ వెంట్రుకలు బల్లునను గొప్పు । సరగ ముడుచుచు జనవిప్పి మరల్కొనుచు
నొకమారు మణిమయ ప్రకటభూషణముల । వదలించి తిరుగా గుదురుపరచు
నొకమారు నవ్యమౌక్తికహారముల్ కొనగోళ్ల । చే జిక్కులు బ్రుచ్చితివియు

౨౫ చెలగి మరియును శృంగారచేష్టలలర
గేరుచుండును బెక్కు విహారములను
సొబగు వీరెడు వగ కాని జూచినపుడు
మరులుకొలుపును వెలయింతి మహితగతిని

౨౬ పొలుపుగ నిన్ను బాశి యొకపూట మహాయుగమంచు నెంచుచో
వలనుగ నీవు నన్నిటుల వంచన సేయుచు నిందురేయిదా
దలపక నుందు శేయనుచు దక్కుచు జక్కుచు నిక్కవంబుగా
వలచిన యట్ల మాటలను నే వారవధూటి భ్రమించు పల్లవున్

౨౭ ధనముల నేమిభాతి పుడు దానియు సైన గరించు నీత్రియన్
ఘనమగు మాకు మీచలిమి గల్గుటయే పదివేలటంచు పె
ల్లినయపు మాటలాడుచును వేడుక కాని కరంగజేసిదు

క్రొత్తనెం. ౬౦౦ ప్రాతనెం. ౧౪౩-
గ్రంథనామము — రాజశేఖరవిలాసము
విషయము — శృంగారకావ్యము
కవినామము — కూచిమంచి తిమ్మకవి-
పద్యకావ్యము. కాకితము. తెలుగులిపి.
పుటలు. ౨౬ పద్యములు. ౨౩-
సమగ్రము. శిథిలము.
ఆశ్వా- ౩-
13-4-20-

రయ్యన విభవంబు గాంత్రు గణికాంగన లెంతయు నేర్పుమీరఁగన్

౨౮ వలసిన వారికి పణతియు। వలశిన చందమున దోచి వదలదుగా కెం

దులనైన వేల పాలతికి। వలపును కనకంబునకు సే వలపును గలదే

॥అదియు నుంగాకా॥

౨౯ పల్లవవ్రాతంబు పాలిబల రాకాశి। ప్రకటితోద్ధ స్వత్వపాన నిరత

గురుతరానేక దుర్గుణ గుణాలంకార। సకలమాయా విహార వాద జనన సీమ

భూరికోప వికార పూరిత నిజచిత్త। కఠిన వాక్య క్రియాగ్రధిత రసన

ధరన నీతుల కెల్ల గురుతు మీరిన తావు। దానధర్మ దయా విధాన హీన

౩౦ శాకినీ భూత భేతాళ సమర దైత్య। భీకరాకార విజయ గంభీర నినద

సుమశరారామ మార్గ భాసుర సమగ్ర। లగ్న కలకంఠ యుత వల్లి లంజతల్లి

౩౧ కురుచ పైతరుచు గానెరవిన వెంట్రుక। లొప్పు మీరగ దువ్వి కొప్పు ముడిచి

యిల పాత చెప్పుల్ ఫ్ఫుల బోలియాలాడు। కుచములు రవికచే గుదియ గట్టి

తొడగిన కుబుసంబు వడుపున మడత వే। ర్పడి యుడు నాభిపై పసపు రాశి

యలుగుతోలున మీరించు నంతయు మాశిన। పెద్ద పట్టము బాల ప్రీతి గట్టి

౩౨ బారుసు నాసలు బుచు చంద్రింపు బొట్టు వెట్టి। యుడరు కన్నుల కంజనంబు జ్వలం డరదిద్ది

బాశి నోరున తమలంబు పూని యిటుల। విటుల పలుమారు నగ జేయు వృద్ధ వేశ్య

౩౩ పద్మమై ననుదగు మహాపద్మమైన। శంఖమైన నొసంగిన జాలకుండి

ధనదు మెచ్చ, దాకింత్తైన దనకు గలుగు। విత్తమంతయు నీకున్న వేశ్య జనని

౩౪ వసదాగిన పులుగు క్రియన్। విసువక తగ బేలు కొంచు వేశ్యాంబ కదుర్

బిసరేగి బూతులాడున్। పసగవిగియు నీనియుడల పల్లవ తతులన్

౩౫ అకులు పోకలుం మణులు హారములున్ బహుగంధ సారముల్

కోకలు రూకలున్ మదిని గోరిన యట్టి సమస్త వస్తువుల్

ప్రాకటమొప్ప మాయలొనరించి బన్ని భ్రమించుచు నేర్పుమీరగా

జేకొను భావిభావలుల చేగని కొంబ విచిత్రపై ఖరిన్
౮౬ మిండడాకనాటురేయిరాకుండె నేని కొసువీసంబు చేతికిగలుగనందు
కించుకే నియు నిదుర బోనీదు కలాడు గడనలేబోడియుష్పపె స్కంచు మువ్వో
౮౭ ॥ అట్లగుటం జేశి పల్లవ విరహితయ్యైన వేశ్యవారి ఝుధనంబు గాని జం
గమ విటునాక్షకురాకలండు నేయునియథార్థ ప్రకారంబు నంబరికినవిని
౮౮ నమ్మక స్వపభటులతిశీఘ్రమ్మున గ్రమ్ముకాని సకలగణికాజనగే
హమ్ములు నిమ్ముగ దూరిముదమ్మున బరికించుకొనుచు తగనచ్చోటన్
౮౯ ద్యూత మధుపాన వ్యదుసంగీతసు సాహిత్యనృత్యకేళుల చేతన్
బ్రీతిజలంగుబోజంగవ్రాతమ్ములగనిరి చిత్రమై ఖరిమెరయన్
౯౦ ఈ గతినుండ జూచి ధరణీశ్వరు పాలికిబారువెంతయున్
వేగమె చేరి తద్విధము విస్మయలీలనెరుంగ జెప్పినన్
భోగము బాన వేకిటుల బొంకులుబల్కుట నీకొకింతయున్
బాగుగ నేయుటంచు నరపాలుడు కోపము మీర జూపుచున్
౯౧ ప్రస్తుత పోరుగు పిల్లెల కున్నేగినదూత పెళ్లగొట్టునన నప్పుడే
ఖిన్నత మీరగనతువచ్చె విన్నపము నరింప ధరణి విభుడప్పళన్
౯౨ యక్కడ జూచినం బురినొకించుకయున్ నెడ లేకయుష్పుడున్
వెక్కను నెక్కవై గడన వేములుగా చుకయుండు రిప్పుడే
దిక్కన నొక్కవార సుదతీమణిగల్గక యుండు టెంతయు
న్నిక్కిలి భోధ్య ముంచు మదినిల్పక దిగ్గన లేచియుత్తరిన్
౯౩ నల్లని శాలు ముసుంగిడి యెల్లజనంబులను డించి యుంపాందమహా
వల్లభుడు తానె చనియె మహోల్లసమున వేశ్యవాటు కున్నతలీలన్
౯౪ ధీరుడు భూవరుండిటుల తీవ్రగతిం జనితద్గృహంబులన్
సారణగల్ల పద్ధతుల జూడదాణంగె విచిత్రలీలలన్

గేరుచు కోరికన్ మదనకేళుల దేలుచు నుండువారలన్
భూరిసుగంధపుష్పమణిభూషణధాముల నిర్పువారలన్
౯౫ మంజీరకింకిణీమణికంకణాధ్వనుల ఘల్లు ఘల్లున పెక్కగతుల ప్రాయ
క్రమనియ్యనూత్న ముక్తాహారజాలముల్ జిగిగుబ్బదోయిపై బిందులాడ
సురరాజనీలభా సురశిరోజంబులు ముద్దునెమ్మోముపై ముసరికొనగ
నాశికాభరణరత్నవ్రాతముతజాల బింబాధరంబుతో బెనగులాడ
౯౬ విరులు జదరంగ కమ్మలు వీరవిగదల బూని నటియించు బంగరుబొమ్మయనగ
నుపరిసురతంబు శేయు మహోత్పలాక్షి గనియెనొకయింటధారుణీకాంతుడపుడు
౯౭ ఘనమొప్పం బృషభాస్యతిం ప్రియుడు బొక్కించా కటుల్ రాఢుడై
దనరంగూరిమితోన ధామముఖియున్ పాదన్యస్తహస్తాబ్జయై
జనితోద గ్రవిలాసలాలసయుక్తై స్వవృద్ధతిం దైనుకం
బను బంధంబున గూడుచెడిగని గోత్రాధీశ్వరుండొక్కెడన్
౯౮ పానుపుమీద మస్తకము బాహువులున్ ముఖమున్ గుచంబులున్
బ్రాణికెమీర మోపికటు పొందలరారగ మీదికెత్తియున్
దానవశింపదంతి క్రియ బాణడు పాణి విస్పష్టమోహనుం
డైనెరిపైభవముల్ గవయు నవ్విభుడొక్కెడ జూచె నిమ్ముగన్
౯౯ చరణములుం గరంబులును సయ్యన జూపుచు రొమ్ము మోపుచున్
చిరముగ శయ్యమీద సొరదంగడియించికటుస్తలంబుదా
నురుగతి నెత్తుచున్ ప్రియుని నాప్పబిడా లపుబంధలీలలన్
బిరిదికొ గూడు వేమగని పృథ్వితలేశుడొకింటలోపలన్
౧౦౦ తిరముగ గూర్చున్న హృదీశ్వరు తొడలపయిం నొకింత వాల్గంటుతొడ
ల్మరియెత్తియు నిచిగ్రాహ్యల కరణంబానరింప నృపుడుగనె నెమ్కింటన్
౧౦౧ మోముననోమునుంచి గుచముల్ చరణంబులు దోర్యుగంబులున్

॥రాజశేఖరవిలాసం॥ ---- ఆ--౩---

భామినియుం హృదీశుడు నుభక్త్యగతిన్ గదియించి యంతయున్
బ్రేమజలంగు కౌశ్యమను పేరిటి బంధము గూడుచున్నన
ధ్భూమివరుండు గన్గొనియె పొందుగనొక్కనికేతనంబునన్
౧౦౨ సరవినొకపిక్క హృదయేశు శిరము నందు\పొందుగా నిడియొకపిక్క కిందజేర్చి
తవిలి శూలచితాఖ్యబంధంబుగూడు\సఖియగనె నొక్కయుక్తన జ్ఞనవరుండు
౧౦౩ పదములు వంచి నాయకుని భాసురనాభితలంబునందుస
మ్మదమున నుంచి యంతయును మక్షవకర్కటుయుంసమాఖ్యచే
బాదవిన బంధలీల్తిను ఫుప్పుశిలీముఖకేళిగూడు సమ్మద
మ్మదవతి జూచె భూవిభుడు మానుగ నొక్క గృహాంతరంబునన్
౧౦౪ రమణుని వెన్ను మీఁద రమణాంనొక పాదము జాచి యొక్కపా
దము బ్రియ కాళ్లకింద బ్రమదంబలరారగ నుంచి జెల్వచే తా
గ్రమమున నప్పుడప్పుడుక గ్రమ్మర వీక్షడ వేణుధారణం
బమరగ గూడుచున్న సఖియుంగనె మానవభర్తయొక్కెడన్
౧౦౫ ఝమ్మగయంతియూరుయుగమెత్తకయుండ నటుల్ బ్రియుండుపా
దమ్ముల బిగ్గబట్టి విదితమ్ముగ వీడితనామధేయబం
ధమ్మున మన్మథాహవము దానొనరింపగ నొక్కచబ్బనే
హమ్మున జూచె భూమివరుడబ్బురపాటు మదింజనింపగన్
౧౦౬ నెరియొకతోడయడ్డంబిడి\మరియొకతొడయెత్తియును బమదగజయానన్
పురుషుడొ కింటంజృంభిత\కరణంబున గవయు నవని కాంతుడు జూచెన్
౧౦౭ యులమితో బ్రియునిదో యిటనుద్రికంబిడి\గురుతుగా నొకగోడదరికి జేర్చి
కరయుగంబున మనోహరుని కంఠము బట్టి\తగగనవ్వుల తన్నితన్న పట్టు
పొలుపొంద గళరవంబులు మీరబెలగంగ\సారెకు నూర్పులీను సందడింప
తనరగు హృదంతర దండము తగబూని\వెలవేని కొర్కెలు విస్తరిల్లి

మానినీమణి జాణయై మరుని కేళిదవిలియ వలంబితాఖ్యబంధంబొనర్ప
ధారుణీనాథుడొకనికేతనమునందు జూచెనవ్వేళ నంతయు బోధ్యమలర
౧౦౮॥ యిట్లు చతురశీతి బంధన ఖదంత క్షతపరిరంభణాద్యనేక కామశాస్త్ర
ప్రకారంబుల్ జవి విక్రీడించుచున్నం గని\శివశివేతి మంత్రంబులు పఠియిం
పుచు\విఫల ప్రయత్నుండై ధాత్రీవల్లభుండు తనమనంబున నిట్లని వితర్కించె॥
౧౦౯ చార్వులు జెప్పిన విధమిది\డారయ తథ్యంబయయ్యె నప్పటు నకునిం
కేరతి నొసగగలుగును\వారవధూమణిని బ్రతముపడి నిల్పుటకున్
౧౧౦ వెలపొలతిగలగనందుల\కేలయు పెడిరాజునంచు నెప్పుడె సైనం
బలిమిని దెప్పించిన నది\కలుషంబులకెల్ల మొదలు గాదే తలపన్
౧౧౧ కడునడురాతిరయ్యెనని కల్లరి జంగము క్రోధచిత్తుడై
వడినదలించి పల్కునొకవంచన మీర వ్రతంబు మీఁదటన్
విడుపగజాలునో భువిని విశ్రుతవైనొప కీర్తి నొందగా
బడునకొ నీలకంధరుని భాగ్యద నుగ్రహమెట్లుయున్నదో
౧౧౨ వేశ్యానొసగెద నని మున్న విశ్వసింప\బలికి యిట్లుదెట్లు బొంకుదు పాటుదప్పి
మహిని సత్యంబు కన్న కల్మషము గలదె\నెట్లు శాయంగమానవ కోటులకును
౧౧౩ ముసుహరిశ్చంద్రముఖ్యులౌ మనుజపతులు
నిత్యసత్యవ్రతాచార నిపుణులగుట
గాదె చిరకీర్తి సకలజగంబులందు
జెందిని ర్యాణరాజ్యాభిషేకులైరి
౧౧౪ కరిహయభటశిబికనకాంబరధనమణిభూషణాదిబహువస్తువులి
ధ్ధర నెన్నగ సతతంబువెత్తిరముగ సత్కీర్తిదక్కదీ రాత్ములకున్
౧౧౫ మును దీక్షయొసగు వేళల\ఘనుడగు గురునాథుడెంతగాదని యున్నన్
విననొల్లక వ్రతభంగం\బొనరింపదలంచుటుప్పుడుచితంబగునే

౧౧౬ ఆవిగాళ్లన నెచ్చెటునకు । నాడుగక పట్టంబు దెవి నాసగి ధరిత్రిన్
విదితంబుగ శపథము కో । విధుపెన్నెగ నిలుప్రకొనుట విహితంబనుచున్

౧౧౭ ఆవనిత పెన్(ద్రు)డెంతయు రయంబె గృహంబున కేగి సంతత
ప్రవిమలశీలి యైనతన భామిని నాయ్యన బార బిల్చియో
ధవళసరోజనేత్రి విను ధర్మయుతంబగు నొక్క వాక్యమున్
తవిలినభక్తి తోడ విశదంబుగ నీకు నెరుంగ జెప్పెదన్

౧౧౮ సరసము మీర నొక్క విటజంగము ధూర్జటి బోలి నేడు దా
నురుతర వీల నెయ్యడల నుండియొ వేగమ జేరి స్నసజ్ఞాం
త్రరమున జూచి యంతయు ముదమ్మునదేవన లిజ్జికేరుచున్
గు రుతుగ నొక్కవారసతి కోర్కె నొసంగుమటంచు బల్కినన్

౧౧౯ యియ్యకొని భటుని చేతికి । నెయ్యంబున ధనము సంగి నెరినొక పదఫ్రం
వాం ఇయ్యవి దెమ్మని పనిచియు । నయ్యడవారలను నమ్మ కతి శీఘ్రమునన్

౧౨౦ చని వేశ్యవాటి తరుల్లను గ్రమక్రమమున । వెదుకంగ నందు నెప్పెలదు వెల్లి
పల్లవ సహితమ్మె పరిపరి విధములు । గురుతుగా మరుకేళి గూడుచున్న
గనుగొని వ్రత భంగమునకు నెమ్మది బాల । వెరచి యంతయును వివేకివనుచు
నీకు నిష్పిధమెల్ల ప్రాకటంబుగ లకార । దెలుపవచ్చితి నతి తీవ్ర ఘణిత

౧౨౧ నిందుముఖి యన్న డు నెరుంగ మిట్టు బోళ్ళ । మభపుబలు మాయగా బోలు నైన నీదు
బుద్ధితోడుత నూహించి పాసగ నొక్క । వాక్యమిట్లని పల్కు పిమ్మపలను మీర

౧౨౨ అనుమను జాధీశ్వరుగని । ఘనవృదు మధురోక్తులలర కాంతామణియు
న్ననుహృదయాధీశ్వర మున్ను । విన వేశితి గళుని కధలు విబుధుల వలనన్

౧౨౩ చిరతర వేల భక్తతతి చిత్తములారయు గౌరియీశ్వరుం
డరుదుగ బెక్కురాకలలన హర్నిశము జరియించి తొల్లియున్
దురిత విదూరుడైన చిరితొండని నిశ్చలభక్తి జూడత
ద్ధరసుతు కూరడగా నడిగి వానికి నిచ్చెదె మనోరథార్థమున్

1/8 3
1/8-3-23
రాజశేఖరవిలాసము
[illegible]
[illegible]

౧౫౦ భక్తిచెడకయుండి భల్లాణయి ప్పోళ| మదిదృఢంబు విహారమట్లు పరచి
చేయుకార్యమిక నుచింతింపవలవదు| నాకునైకడుప్పిన ప్రగతిని
౧౫౧ అనఘున జఘునగన్నాని యను జేపతికి| విను విను తాంగిళో భనతదనర
నీచిత్తమరయంగ నీచందమునవార్తి| జూచితి నిజమిది చోద్యమలర
నిరువురి హృదయంబు నేకమైయుండిన| కోర్కెలన్నియు నానగూడగలవు
మొనసి నిన్నీ వేషమున నాసగినయప్పు| డప్పటివరుడు క్రోధాత్ముడగుచు
౧౫౨ వారకామిని దేకిటులూరిలోన| వరుని నెడబాసియొంటుమ్మైసర వినున్న
యట్టి మగనాలి దెబ్బతీ వనుచు నొల్ల| క్రాజ్ఞమెనరింప గలడ మిత్రాగ్రహమున
౧౫౩ కావున నిన్నీరూపము| తోవిటశేఖరుని కడకు దోడ్కొని చనగా
దీవేళ వేశ్యకామిని| వేవేగమరమ్మటంచు ననిచిన యంతన్
౧౫౪ అంతపురి కరిగి యుంవ్యాళి| కుంతలి వెలయింతియగుట కున్ జలగుచును
స్వాంతంగనియుంతే నియు| సంతసమున మల్లికాంబ సవతికి ననియెన్
౧౫౫ కల్లరగాదు విరాళిగొన్నవిటు జంగంబంగనంగోరుచో
నుల్లంబెల్లను పల్లవింపననుసీ వాఫ్పింప కోనల్లవా
భల్లాణక్షితిపాలశేఖరున కున్ పట్టంపుభోగిన్నై
చల్లంబోనిటు వంటిచుల్కని పనుల్ చేయంగ నీకర్హమే
౧౫౬ పోయక్క వారకామిని| గాయిప్పుడు లంకరించె కరమొప్పమనో
నాయకునికడకుబోవ| త్వానేయరు గదమ్మనన్నవికచాబ్జముఖీ
౧౫౭ అనుడు గూరిమిసవతి నెంతైన గరుణ| మీరవారిజాక్షిత్వాగారవించి
పలుకు నిట్లని యో ముద్దు కలికి మేలు| చెలగినే బుద్ధి వేవేలు శాయుజాలి
౧౫౮ నీరజగంధి నీవనుచు నేననుచున్ స్మరిభేదమెట్టియు
వారికతంబు నంత్రత ము వంచన నొందకయుండి భక్తియొ
ప్పారిన జాలు నీవచనమాత్మగ్రహించి వడట్టులంపగా
నేరవు కామశాస్త్రగతి నిక్కము బాలవుగోలవారయన్
౧౫౯ యుభరాజంగానము నునీ| విభుగానిపు మెలగుచుండు విధమింతయుగా

దభినవవిలాససుమశరు| నిభుడంచ్యుతి రతిరహస్య నిపుణుడు సుమ్మా
౧౬౦ చొక్కులదక్కులం మిగులసొంపగు తేటమిటారి చూపులున్
జక్కని మందహాసముల చారువిలాసములన్ సలీలచెం
పెక్కుడు దివ్యవాసనల నింపగు తియ్యని ముద్దుబల్కులం
నిక్కపువారకాంత కరణిన్ వలపింపవలెన్ భుజంగునిన్
౧౬౧ మరియును సమాక్రశాస్త్రప్రమాణసరణి|
దవిలి పురుషాయితాది బంధములయందు
ప్రౌఢయ్యైకూడవలయు నేర్పున జలంగి
పల్లవుని యుల్లమల్లన పల్లవింప

* పల్లవింప అనిపుం [illegible]

౧౬౨ అటుగాక హృదీశ్వరుచెం| గటనే నియ్యకొని వజ్రక్రమ్మర నిలుడా
కటులాలక నిన్నంపిన| పటుశేఖరి నలుగ వేశ్యపాలుడు చెలుమా
౧౬౩ అని సవతి నూరడిలి బలికి యక్షణంబు| చల్ల మాదవి తుదివేని సంతసంబు
దనరపతిహితమునకున్నై తానె వేగ| ముననలంకృతియొనరించుకొనదొణంగె
౧౬౪ సుందరులు గొందరు ఝుడిందు ముఖికి| కుందనపు కిందియలయందు పొందు మిగుల
నెంచగలిగిన పన్నీరు నించి చాల| నంద మొప్పార జలకంబులాడ్చిరి సెగెని
౧౬౫ ఓడరాజవదనయొక్కతె| తడియొత్తెను రాజసతికి ధౌతాంబరముల్
వడిదాల్పునాపనె సొగసుగ| కడు వేడుకతో నొకర్తు కాంతామణికిన్
౧౬౬ సొంపుగనింద్రనీల మణిశోభల నేలగజాలి సోగకై
పెంపెసలారు నున్నగురులు పెద్దయు క్రొమ్ముడి దిద్దె కూర్మిలం
సొంపుచు చెంపమీరెడు సమున్నత దివ్య సుగంధయుక్తమై
సంపెగ దండ జుట్టె నొక సారసనేత్ర నృపాల పత్నికిన్
౧౬౭ ముద్దులగుమ్మ మోముతెలి ముందర గాపు మెరుంగుటద్దమున్
తద్దయు నిల్పె నొక్క వనితామణి కస్తురిబొట్టు మోమునం
దిద్దె పడంతి యొక్కతె సారది మ్మకరీ మకరులేఖ వెంతయున్

ముద్దియతళ్కు చెక్కులను మోహనలీలలు ఖించె నేర్పునన్
౧౬౮ కలువలనేరు చంద్రముఖి కన్గవ నొక్క వధూలలామ చె
ల్వలరగ కజ్జలంబిడియె నజ్జనిభాననయోర్తు వేడ్కరం
జిల నలనీలవేణి జిగి శిఖైపగుబ్బలమైని జొబ్బిలన్
కలపములందనంచిత సుగంధయుతంబుగ చిత్రవైఖరిన్
౧౬౯ బారుముక్తాహారవారముల్ గళమున నిడ్పెవేడుక నొక్కవింతుబోడి
స్వావర్ణ కర్ణభూషణములందముమీరధరియించె నొక్కశీతధామవదన
ఘనమైనపచ్చల కడియంబులిరవుగా బెట్టె చేతులనొక బిసరుహాక్షి
కమనీయ్యరత్నసంఘటితమైచెలువొందు మొలనూలిడియె నొక్క మోహనాంగి
౧౭౦ పాదమున నందియలు గట్టె భామయొకతె నుదుటచెర్చుక్కయిడె నొక్క సుదతి మరియు
బేరుగల భూషణములెల్ల ప్రేమనిడిరి రమణులింపారనప్పుడా రాజసతికి
॥ఇట్లుగణ్యశృంగారధారణియైయనంతరంబు॥
౧౭౧ ఘనసారచందన కస్తూరికాముఖ్యదివ్యగంధంబులు దిశలుబర్వ
కింకిణీనూపురక్రేంకారనాదముల్ కడునింపు మీర నొక్కటుజలంగ
ఘనరత్ననికర సంఘటితమైదనరారు నవ్యకాంచన భూషణములు వెలుగ
భూరికుంతలబంధ భారంబుచే బోలె చందమై నడకలు సందడింప
౧౭౨ పీనకుచకుంభయుగళంబు పేర్మిబొదల లలితశృంగారలీలావిలాసములను
పాశవిభారంగనప్పుడా వరునికడకు నింతియరుదెంచె మదనుని దంతియనగ
౧౭౩ ఈరీతి నతులతరశృంగారముదనరార వారకాంతయు బోలెన్
జేరితనయెదుట నిలిచిన నారీమణి జూచి ధరణినాధుడు వేడ్కన్
౧౭౪ ఈలలనారత్నము యీ నీలాలకి యీ వెలంది నీరజముఖి యీ
లీలావతి దగు నాతని పాలిటి జంగమున కంచు బ్రణుతించి వేసన్
౧౭౫ భూవిభవరుడంత తనయంతిపురము వెడలి నెలతజో ప్రాణియురుగబోనినింగినుండి
చూచి సురకాంత వెంతయు బోధ్యమంది యెల్లవారును వినుచుండ నిట్లులనిరి

౧౭౬ ధారుణీశ్వరుబుద్ధి ప్రౌఢిమె సంశెచబో సరగనెందుండియో జంగమొకడు
జేరివారాంగన గోరినతరినిత్యు కానియది యుచ్చుటగాదు వయ్యైన
తనభక్తి జడకుండ బనివడి వెశ్యగా నిల్లాలి నొసగెడు నిట్టిచిత్ర
మెపుడైనను వాదలో కొందరును భళా బాన యెుక్తతియైన మానవేంద్ర
౧౭౭ డేటు కినొసగు ముద్దియ విద్ధరగుట జేశివారలుదమలోన చెలగిపోరు
చున్నగన్నాని యుపోచ్చుచున్నవాడు గాకనిక్కంపు భక్తిగా గలదె యుతుల
౧౭౮ యిచ్చిన నిరుపరి నొక్కట నచ్చంబగు భక్తితోడ నర్పింపకయీ
కుచ్చితములు దగదనుచున్ మెచ్చక యొక కొందరేమి మేలనువారల్
౧౭౯ పురములువాహనంబులును భూషణముల్ ధనధాన్యముల్ నవాం
బరములు పాడి బేరములు ప్రార్థనజేయక జంగమయ్యయే
తెరగున వేశ్యగోరెనవిధీరత నట్లు తడింతి గోరినం
ధరణిపుడెట్లిడి యియ్య కాని దానని బల్కెడు వాడుగొందరున్
౧౮౦ యియ్యకాని వార సుందరి యుదెడలం గళకున్ననిల్లాలినిటుల్
సయ్యన నొసగుట ఘనతయె యియ్యల వతికను చు గొందరెన్నెడు వారల్
౧౮౧ ఆసరోరుహ నేత్రియైనిగాదనకిట్లు పతివెంట వెశ్యయై భవ్యగతిని
జననెంత భక్తియో యనువారుగొందరు ఘట్టిగా భక్తిమార్గంబు ప్రౌని
నప్పుడే భక్తుండు నెఱిపిన విధమెల్ల జేశినయిల్లాలు జేయకున్న
నదియుబో చిత్తనియును వారు గొందరు సతికి భర్తకు నొక్కమతియునైన
౧౮౨ గల్గునబిమతమిది కల్లగాదు న్పలుదు లీలనీజంగమునకు నిల్లాలినొసగి
హరుని మెప్పించి బొందితో నరుగగలడు సరగ కైలాసమునకెల్ల జనులు నెరుగ
౧౮౩ అనుమానక కొందరున్నై కనుగొనన నపైశనృపతి కాంతామణిదొ
హ్రాని చనియలజంగమరా యునిసన్నిధినునిచి మెట్లులనియెన్ ప్రీతిన్
౧౮౪ తగుని గురుబోడి దెచ్చితి నొగిమీరు వరిగ్రహింపు డనో సామియనన్
నగుమొగము లలరగ నప్పుడు జగతీపతి తోడ యోగిచంద్రుడు బల్కెన్

౧౮౫ రమ్ము భల్లాణ నిక్షంప్రరాజ వనుచు। నెమ్మదిని బాల నీవాట నమ్మియుంటి
మెంతదడవయ్యె పడతికే నేగియుపుడు। పూని నీయోజయంత్రైన మాన గలదే
౧౮౬ రంగుగ జంగమవిటుడను। బుంగడు నిశ్శ్రంగిముల కజూచితా తలపన్
వెంగళి వీభ్రూపనికే। సంగతి నలరారు మానసము మానిపాదన్
౧౮౭ కామాంధకారినై క్షణకతమా నీరాక। గాచుచుండగ మూడుకన్నులయ్యె
తలయేరు బలువయ్యె తగమేను సగమయ్యె। గళమూలము నజెందు నిలుకడయ్యె
వలనొప్పుము నుపటువగదపై వలపును। విరిగెను నడుకేయి సిరవినయ్యె
నాకేమికికవెశ్యనీకేటి నిజభక్తి। బూటకంబులచాత ప్రాప్తుగడపి
౧౮౮ నాడ వింతేయె కాకభూనాధువెచటు। వ్రతము వెచ్చుట ఘనశైవమతము వెచటు
నెందుగారగాని పొలతుకనిటులదెచ్చి। యుందుకొమ్మను వారెందునైన గలరె
॥ అని వెండియు నిట్లనియె॥
౧౮౯ అనవలశి నిన్నుయిటువవే। నంటిగాక। తగునె వేశ్యలతో పొందు తాపసులకు
నలశితివి భ్రాష మాకునైయధిపమగను। దీనికై కొమ్మనీనైన బూనియికను
౧౯౦ అనువిటవర్యగన్గొని వినయోక్తినిట్లనుమను జాధీశుడనువిమార
నయ్యలు మీరిట్లు లాడిద గుంగాని। క్షితినయ్యల కుదెచ్చు బిగురుబోండ్ల
నప్పులగా జూడనర్హంబుమాకును। తవిలిమాడిప్లాడదగునె మమ్ము
నాకలినాగొన్నబోనన్న మెప్పురికైన। గలిగిన విడనాడగాదు సుమ్ము
౧౯౧ విమామదికి సంత సంపైన మానవే(త్రి)। నరయుచుండంగ దడవయ్యె నయ్యయింక
తపుమెన్న కనై కొమ్ము తరుణి నిపుడు। కరుణ నని భక్తి నడుగులకారగుటయును
౧౯౨ నృపతి కృపజూచి యిపుడా। కపటప్రవిటజంగమయ్య కడునప్పును నో
తపనకులవర్య కొమాయుగ। నిపుడాడితి గాక సాటియేరినేర్పున్
౧౯౩ కావలననమ్మా(త్ర)మున కౌతుకముం జలువార వారకా
జేవదశాక్షి తెజ్జితి విచెన్నలరన్ బదివేలు శయ్యనా
భావజు చేతి మేలి ననుబంగరు బామ్మను ముద్దుగుమ్మన
జ్జేలనకుం విధాత కును శేషునకున్ దరమె నుతింపంగన్

౧౯౪ ముదమొదవగ నరచందురు। గదుమును పరియుపిదను దురుగడు బాదవెడుతు
మ్మెదకొదమకదుప్రబెదరగ। నదరించును సుదతి ప్పుదుప్రులగుపెన్నేరుల్
౧౯౫ వాసిగనీ సుదతీమణి। నాసము నాసమమెయుంచు నవగంధఫలిన్
భాసురగతిగన్గొని పరిహాసంబానరించు సంతతాంచితలీలన్
౧౯౬ చెలగి జగములు నెలువంగదలచియుడిన। మరుని బలుశింగిణీ పింఛ్లు తరుణి బొమలు
కడగి నప్పింఛ్ల బూచిన కలువతూపు। లీపయోజానన మిటారి చూపులరయు
౧౯౭ చిగురాకు తెంపుబింబము। పగడంబును జెందిరమును బంధూక మునిని
మ్మగువరుల మోవితో దుత। దగునే తులయ నగ నెట్టితా ప్రులనైనన్
౧౯౮ పలువరుస మల్లెమొగ్గల। పలువరసల నెల్బజాలు భామిని నునుజె
క్కలు తళుకుటద్దములతో। గలహించుం దమ్ముడులను గర్లము లెంచన్
౧౯౯ చెలువపలుకులు గండుగోయిలలనేలు। నెలతచిరునవ్వు లేతవెన్నెలలనవ్వు
కలికి కంఠంబు (క)ముకంబు నలరబిక్షు। ముల నుగా వించునెంతయు వలమువిూర
౨౦౦ పరువడి నంచితంబులుగ బాహు వృణాళ్ములొప్పు గొప్పనై
అరుతను ప్రేలవెత్తికర(ప్ర)హారములంచులచీరమీరగా
గురుతుగు నప్పెలంది కుచకుంభయుగంబుల రత్న నసరో
వరమున నుద్భవించె చెలువంబగు తామర మొగ్గలోయనన్
౨౦౧ నును నల్లచీమబారున గేరు నూగారు। వళులజ్జి వీచికావళులనేలు
నిసుకదిన్నెయులతో వెసబారు పిరుదులు। కరితుండముల నెగ్గులరయు తొడలు
మొరయు కాహాళులతోడి రమొప్పు జంఘలు। పాదయుగ్మము కచ్ఛపముల దోలు
నఖపంక్తి బలుమారు నగుతారకంబుల। నడలు రాయంచల దొడరించుంచు
౨౦౨ మేవిమెపశిండిబాయల గెలిచేయు। బూని నిక్కంబు గాదీని మేని కాంతి
అమెందునికువంటు చెలుపైన నిందువదన। కలదె పరికింప మార్తాండకులవరేణ్య
౨౦౩ అనివనిత నెంచియరాగురుడను మోజనసాధనీ గృహము నకుమముదో
త్తాకనిచను ముపేగనీకత। క్కినతాపుల వలదు సమ్మొగిన్నాకనుడుల్

౨౦౪ నరపతియు వేగ నపుడా। గురునకు సైదండ యిడుచు కొమరొప్పగనా
యురు పురదోష్ఠానితనమం। దిరమునకును దెచ్చియునిచి తిరముగ భక్తిన్

౨౦౫ అర్ఘ్యపాద్యాదులొసగి ప్రహర్ష జేసి। యిలు వెడలి మచ్చిక గతన వెలది కనియె
కలికి యిన్నాళ్లనీవు నస్తాగళించు। వరుస నీ జంగమయ్యకే వలయు జుమ్ము

౨౦౬ కాదేని తుని యులుగవడి। మోదెద నని చేత ఖడ్గమును బూని మహా
హ్లాదమున నుండెనొకదరి। నాదిత్యకులాంబునిధి శశాంకుడు పేర్మిన్

౨౦౭ అరవిరెడ్డ బల్లమాంబ విభుని నాతిని కైకొనివాడి చూపులా
యెయ్యెయ్యన మారవేనగవు లొప్పుగ జెక్కులు బారతి విష్ణై
పయ్యెద జారముడ్డు నును బల్కులు చెల్వలరారన ప్పటుల్
సయ్యన జేరి మ్రొక్కి నెరజాణగు పెల్లనెరింగి రంగుగన్

౨౦౮ చెరకుకులు గొజ్జైరియును శర్కరయును బాలును ఘృతంబు కలపంబులు నన్
నేరిఫలసాన్నములు గ్రా। ఖిరులున్ కడునాసగి యంత వేట్కలు మారన్

౨౦౯ పండుటాకులు కప్పురంపు భాగములు ను। ముత్తియపు చూర్ణమును గూర్చి ముగుదవిడెము
జుట్టి యొసగుచు బవళించి శుభగతిల। నుండు నద్దేవుపాదంబు లొత్తుచుండె

౨౧౦ పరిభాషింపగ జూచిన। మరియా విటుడించుకైన మారాడక సు
స్థిరముగనుండిన నవ్వుద। కరిగామిని నతని తోడ కడువడి ననియెన్

౨౧౧ యే విచారము వేకయిటులున్న నీవయ్య। జేరినమే లేమి వారసతికి
పలుకరించిన మారు బలుకవు మూగలా। గునరతి శాయంగ గోరవిరుడు
శిగ్గున బారయుంగశిశువవింతయు గావు। కడు విరాగియున్నావు గండువిరారి
యిత్తరి నీకింత మెత్తతనం బేల। జాగు మాను పుప్రాజ్ఞు బాలనరిగె

౨౧౨ పురుషుడాగి చెయ్యి చెయ్యక పోలతి చెయ్యి చెయ్యరాదని చూచిన చెలగినన్ను
కొరవ వెన్న దలంచి యెవోగుట్టుతో డనున్నవాడవు నీకిది యొప్పదనఘ

౨౧౩ సరసము మీరగ రుచును శయ్యకు డాప్రిక పుంగలించి సు
స్థిరముగ మోవియాని నును జెక్కుల గోరుల నొత్తి లీలబ

మ్మరురతికేళి గూడి చెలి మానసమున్ గరగింప కున్నెనె
వ్వైరులకు నెంతయున్ మగతనంబని ప్రాణిభోజంగు జంగమా

౨౧౪ ఆగుగాని లెమ్ము టంచును। జిగురాకుం బోడి యుతని జనకిని తాని
మ్ముగలేవక స్థాణువనం। దగియున్న మహాత్ము జూచి తనలోననియెన్

౨౧౫ శివశివ శేవయుంతయును జేశిన నైకొనుగాని యీావిట Daybreak
ప్రవరుని కించుకే నియును బారద్ధు వెరాహము నెమ్మనంబునన్
దవిలి పడెంత వెమ్మనుచు తాబతి మాలిన నుంగరంగడి జాతి
భువి జలికూటి నైనిడిన పొందలరారెడు వెన్న క్రైవడిన్

౨౧౬ నిక్కువంబుగ తూర్పుదిక్కు వెళ్ళెల జారె। చక్కనొక్కట వేగు జుక్క బొడిచె
తామ్రచూడంబులు తవిలి కూయదొణంగె। చెదలు ననుడులు తైజంబు దప్పె
జారచోరాదుల సంచారములు మానె। కమలాప్తుడుదయించు సమయమయ్యె
నిపుడైన మరుకేళి కిచ్చ శేయడు మంకు। జంగమవిటు చిష్టాచను నెయుంచు

౨౧౭ నీశ్వరాయి ట్టి చిత్రంబు విని యటంచు। తత్తరించక విభుని చిత్తంబు కొను
బలిమినైనను గావింతు నలరనితని। ననుచు విరి పాన్పు పైనెక్కి న ప్పుడాటు

౨౧౮ ఘనతరంబగు దీపకళికెలు నల్లడ। తైలుగక ప్రఫ్ధూపములు వెలుంగ
కాంచిసమంచిత ఘంటనినాదములు। మెరయ పుష్పాడి భూతి కరణిదనర
పరిమళాదులు వింతబాగుగ జలపేర। సొగసు బల్కులు శివస్తోత్రములు గ
నలరు సన్నగి గణంబులు హారములు లలిత నలరంగ ఫలరసాన్నములు బాల

౨౧౯ లింగనైవేద్యముల భంగి వండుమీర। నతి వశివరాత్రి జేశటి గతి నితనదు
దేహము భవునకర్పింప తివిరియపుడు। కరయుగము సాచి తుదివేణి కౌతుకమున

౨౨౦ ఆలింగని నొనరగ ధారా। నాలింగమున కస్సు ది విీయ నమ్ముద్దుల ప్రా
యమ్మాలింగని మెచ్చి హారుం। తాలోనెల్లాంక్ష బాలుకై తగ నిష్ఠన్

౨౨౧ శంభుడా బల్లమాంబ హస్తములలోన। నిస్థిరంబున బాలుడై నిప్పటున్న
యు ప్పైలం దుక మరి గష్టి దనుచు సోలి। చంఢ్ల చేప్రార వాపోయె చన్నుగుడుప

౨౨౨ అదివిని బాలున నొదిగియున్న నృపాలు డనె సతి కష్టిత స్వాంతుడగుచు
పాలతిరో యిదియేమి పుట్టుగాత్రాళిపై యున్నదానికి బొధ్యమొ ప్పనిట్లు
శిశువు పాపోయెడిదె ప్పుమటంబుదా లోపలి కేగక లోతు దెలియు
నడిగిననిట్లను నవనీశ కంటివా మెచ్చుగా మిండడై వచ్చినట్టి
౨౨౩ యెుడయుడి ఘుడు బాలుడై యుండి పోరుబున్నవాడన గ్రమ్మరను విదతోడ
తరణివంశాంబు నిధిశీతకిరణుడైన ఘనుడు భల్లాణ ధారుణీకాంతుడనియె
౨౨౪ బాలునకి వ్రేటు పడ్డము వేలా వద్దనుచు జెక్క విరుగడ నొనరగ్
ప్రేలుము నుప్పైకి ఖ్యాతమును పాలును బోయుము జలంగె బాపెందుముఖి
౨౨౫ నావుడ బజ్జాస్యయుట్లను భూవరేణ్య పాలుత్రావడు కొట్టంగ కేలురాడు
మూడు గన్నుల నలరియున్నాడు వాడు నితరులకు జల్ల నీవింతయుత మైన
౨౨౬ అనుడు నృపుడింతవాడితె మ్మావాడయని నిజులికి కంట్లమూడైన నీశ్వరుండు
వెత్రి గుత్రిగ జేశనగ్ వెళ్ళనడిగి కొనియెమన భక్తి దెలియంగ కోరియుటుల
౨౨౭ అనుటయు బాలుని దోత్తాని వనితారత్నంబు వేగ దాచ్చరము వెడలగ్
ఘనుడా శంకరుడంతట మునుపటుత నచిరు తచంద ముల వానివెసగ్
౨౨౮ జడలలో మిన్నేరు జాబిల్లి శికపుఖు ప్రవితోలు నుసుశాలు ప్రనుక సరులు
చేత ముమ్మొనవాలు బిలువ సూతిగములు నొసల మిక్కిలి కన్ను విసపుకుతుక
వెలిమిడి పై ఫూతతెవిగ బ్జిత త్తిడి సగ మేనగట్టుల సామి పట్టి
మొగవున చిరునవ్వు మిగులగూరిమి చూపు వన్నె మీరెడు పాపజన్నిదములు
౨౨౯ నలరనలువయు వెన్నుండు నఖిల సురలు మునులు ప్రముదులు గొలువ సమ్మోదమునను
బ్రవుడు సాక్షాత్కరించె నృపాసముగ్రుడు గుబు భల్లాణు నెదుర నత్యద్భుతముగ
౨౩౦ అవ్విధంబు ప్రత్యక్షమైనయట్టి యుష్ఠిరూపాక్షు గాంచి సాష్టాంగమొరగి
ముదముతోడుత కెల్గోయి మొగిచియువని నాయకుని విష్టులని నుతి శేయుదాడగె
౨౩౧ జయజయ నీలకంఠ పురశాసన శంకర నిర్భయంకరా
జయజయ శాంభవీరమణ చంద్రవిభూషణ భక్తపోషణా
జయ జయ దేవదేవ మదసామజ భంజన యోగిరంజనా

జయజయ ఫాలనేత్ర విలసద్గుణ మండన దైత్యఖండనా
౨౩౨ నారద తుషార శరపారదపటీర వరశారద విశాలత నీరద నిభాంగా
వారణ సురాహిత విదారణ జగద్భరణ కారణ మహాభయ నివారణ భృతైణా
ఘోర గణ నాథ శ్రుతి పారగ జగన్నత ఘనోరగ విభూషధరి క్రుహార గరళానా
సారస భవార్చిత సుధీరస ముదంచిత కృపారస సముగ్రఘున సారస మహాసా
౨౩౩ జయగిరీశ సురేశ ముఖ్యామరస్తోమ వెతాళి స్మిత స్త్రీ కబ్బాహ్వాక రోద గ్ర రత్న ప్రయు
క్తావతంస ప్రభా సంచయా త్రుంచ ళృదారంభోరుహా భక్తలోకామరోర్వీరుహా
హార నీహార కర్పూర డిండీర మందార గోక్షీర హారా వళీ చారుకీర్తి ప్రకాశా మ
హేశా కపర్దాంచి తేందు ప్రభామండల ప్రస్ఫుటద్దివ్య కల్లోలినీ కైర వెందీవరా
౨౩౪ దీవరా గ్రావరా ట్కన్యకా చారు వక్షోరు హాద్వంద్వ విప్తాంగ రాగ ప్రదీప్తోరుదో
రంతరానంత దోర్వృత్త రోమా జాత జాతాండ భాండోదరా సాదరా భూరి వేదండ
చర్మాంబరా తాండవాడంబరా జంబజి ద్రత్న శోభావిడంబోజ్జ్వల త్కంఠ హాలా
హాలా వాలఖిల్యాదియోగీంద్ర హృత్పంక జేందిందిరా సుందరాకారలోకైక
౨౩౫ వీరా సువర్ణాద్రి ధీరా భుజంగేంద్రహారా మహోదార వారాశి గంభీర నారాయ
ణాస్త్ర త్రిపాత్రా చిదానంద చారిత్ర నీదివ్య చారిత్ర ముత్ శ్రీశ నేక భోగేశ
దేవేశులుర్ వర్ణనల్ శాయగా జాలరే నెంతవాడగ్ మహా మూఢుడగ్ నీ లుకారుణ్య
౨౩౬ భావంబుతో నన్ను రక్షింప నాహీనంబియా రీతి ప్రత్యక్షమై నిల్చి బ్రోవుమా దుర్గ్ శిక్ష
యోగీంద్రులుగ్ గానలే కుందునీ పాదకంజాతయుగ్మంబు వీక్షింపగా జేయుటగ్ జే
శినే ధన్యతం జెందితిగ్ బూనిలోకంబులుం గాందరజ్ఞ నిజంబా ప్రఫేం జేకటుర్ స
ద్బుధా క్షంబుగా నంగ లేకుండు చందాన నత్యంత మాయాంధ కారంబు చేజిక్కి నిగ్ గానె
౨౩౭ గా లేక కైవంబులంచుగ్ వడిగ్ రాలనె ల్లం నెరంగా ప్రియంబేమియుర్ మేలు నొందంగ
లే కుండు రెంచగ్ ఘనుల్గాంద రిమ్మేన సుజ్ఞాన దీపంబు దీపింపగా జేశి తత్త్వంబు నింగాం
చి వాంచార్థ ముల్గాందు రానంద లీలం చిదానంద నిష్ఠా ప్రముఖు న్మత్తి కాంతామ
గ్గీంజెందిశ శ్వ ద్విభూతిం బ్రకాశింప్రచున్నట్టి సద్భక్త సంఘుంబులం బోలెనే నన్నుం
౨౩౮ గృపా దృష్టి నీక్షించి రక్షింపుము మహేశా విరుత్రేశ పాపౌఘనాశా నమస్తే నమస్తే న

॥రాజశేఖరవిలాసము॥ ---- ఆ ---- ౩ ----

మత్తేభము॥

॥అని వినుతించి సనత్కుమారుండు॥

౨౩౯ యిట్టిద నేవరమైనను హెచ్చుగ బ్రార్థింపుమి కిప్పుడిమ్ముగ వితో

నెచ్చుటనైనం తులయైన వచ్చుని జంగమైన భక్తవరులి కెగలకే

౨౪౦ అదినివేదటంచు విడనాడక నీదగు భక్తిచక్కగా

కడుకడముట్టజేశితి వికౌతుకమ్ముర్ జలువారమేలునే

వడతినివారకాంతగను ప్రాడినాసంగితి నన్నసంశయం

బుడుగమద్ధారుణీతలవరోత్తము నిక్కము మానసంబునన్

౨౪౧ సతుడనైయుంటి నీకుపుడతుతీతముగ జనకుడవునే ప్రసతి జననవాకు

తిరమువిారంగ బెజ్జమహాదేవితోటి సాటియమ్మదరిత్రిశనేటిశేయ

౨౪౨ అనినృపజేశి శంభుడలడంబిక కిబ్లను నోవెలందియా

జ్ఞానకుల నాధుచందమిపుడిమ్ములర్ గనుగొంటి నేనువే

ఘనువెస గోరనియ్యకొని సద్గణి కాంగనగల్గకున్నబో

తనకులకాంత నేయొసగెతద్యము గావెలయింతిబాగుగన్

౨౪౩ యితడింత భక్తవరదుండిత నికి మనలోకమిప్పుడీవవెయనిన్

పతిబల్కులు వగవిని పార్వతిదా నిట్లనియెమికుల ప్రమదముతోడన్

౨౪౪ యిందుకిరీట నీకేభక్తవరుడైన ప్రాణముబాసంగును భాగ్యమొసగు

తలరెంబియొసగు సులలితనూజునిగూడిగావంఢియొసగునుగానియిటుల

మానంబు దిగనాడిమానినినీరాడు మానమిచ్చుటజేశిమానవేశు

డధికనిశ్చలభక్తుడత్యంత సజ్జనుండితనికి మనలోకమియ్యవలయు

౨౪౫ ననిన శర్వాణిపలుకులకలరినచ్చెవుడంత మునులు బ్రంహాదులభినుతింప

దాగలు ముకుళించి పద్మములదెగహాశింప తరణియుదయాద్రిపైదోచె తక్షణంబ

౨౪౬ దివిన పురోజనులతవివి నృత్యంబాడ కరమొప్పగంధర్వ వరులుబాడ

సకలదేవతులును ప్రకటించి పొగడంగ శుభవేలది వ్యదుందుభులుమ్రోయ

ప్రడమి నెల్లెడలను పుష్పవర్షంబాపు నరులెల్ల తలయెత్తి నరశిచూడ

భల్లాణ ధరణీశు భామలనిరువుర పశిడివిమానంబుపైనివేక్కి

౨౪౭ దనరనెక్కించుకొనికడు ఘనతమీర బూని భల్లాణుతో జగంబులును తింప

దగిన శృంగబైం(ద్రు) నెక్కి భూతలము నుండి భవుడు వెంచేశెకైలాసభవనమునకు

౨౪౮ అంతనయీశ్వరుడానందచిత్తుడై గౌరియు నుండాను ఘనతమీర

భల్లాణుభూపాలు ప్రమధులలోపెద్ద గాజేశి పట్టంబు గట్టిమిగుల

మంగళగీతములంగనల్సైసబాడ శంఖాదిరవములు సరవిమ్రోయ

నిరుగడ బ్రంహాది సురలు శేవింపంగ ప్రమధగణంబులు బలశికొలువ

౨౪౯ రమణతోడావెదగపర బ్రంహమగుచు జగములన్నియు నేలుచు శాశ్వతముగ

రత్నశింహాసనస్థుడై రాజసమున నవిరళంబుగ సుఖలీలదవిలియుండె

౨౫౦ అనుచుసూతుండు నైమిశారణ్యవాసులైయలరుచుండెడు శౌనకాదులకును

రమణియ్యబసవపురాణోక్తమైనయీ భల్లాణరాయభూపాలుచరిత

వినుతింపక్రమమున బనిబూని నాపేర్మి విధమునరచియించి విమలభక్తి

వనరమీకొసగితి దగవిారవిందులు తప్పులు క్షమచేశి దయదలిర్ప

౨౫౧ నిమ్మహాకావ్యమెప్పుడు నిద్ధరిత్రి నేప్రతుపొవిస్తరిల్లి బుధేంద్రులెల్ల

బొగడ నాచంద్రతారార్కమగుచునుండు నటులనానరించి మముబ్రోవవయ్యశర్వ

౨౫౨ నరవరులకు గృతులొసగి ధరణిగ్ కవివరులు సంపదలబాదలుదురుకా

నెరినిహపరసుఖములకై యురుబుద్ధినీకుకావ్యమొసగితి నభవా

౨౫౩ యీకథ వ్రాశిన జదివిన ప్రాకటముగవినినయట్టి భవ్యులకెల్లన్

శ్రీకరముగ నభిమతములు చేకురుగా జేసుకరుణ జేయుమనంతా

॥అనియుపద్యంబున విన్నవించి॥

౨౫౪ కరతలభరితకురంగా నిరతరకరుణాంతరంగసింధునిషంగా

కరిదనుజమదవిభంగా గురుతరహృత్పద్మభృంగకుక్కుటలింగా

॥రాజశేఖరవిలాసం॥ ----- ఆ---౩----

మురహర శరవర ముని జన శరణా సురవర వరద కుసుమశర హరణా

చిరతర గుణ విలసిత కరిహరిణా పరమపురుష నిరుపమ శశిభరణా

సదమల తరరూపా। సర్వలోకప్రదీపా

ముదిత బుధకలాపా। ముఖ్యసత్యానులాపా

విదళిత ఘనతాపా। విశ్రుతోద్యత్ప్రతాపా

కదనతలసకోపా। సాంబనాహార్యచాపా

గద్య॥ ఇతి శ్రీమత్కుక్కుటేశ్వర వరప్రసాద లబ్ధ కవితా సామ్రాజ్యధురంధర (ఘనయశోబంధుర) కౌండిన్యస గోత్ర పవిత్ర కూచిమంచి గంగనామాత్య పుత్ర బుధజన విధేయ తిమ్మయ నామధేయ ప్రణీతంబైన రాజశేఖర విలాసంబను శృంగార కావ్యంబునందు సర్వంబును తృతీయాశ్వాసము॥ శ్రీరామ॥

మాతృకతో సరిచూడబడినది

86